సాక్షి ప్రకాశం

గురువారం । 22 । ఫిబ్రవరి । 2024



సంక్షేమమే ఆయుధం.. సైనికుల్లా పనిచేద్దాం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. - 8లో..



ప్రజల చెంతకే సుపరిపాలన

జగనన్న ప్రభుత్వంలో ప్రజల చెంతకే సుపరిపాలన అందిస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
34/24

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

25న ఆకవీడులో రాష్ట్ర స్థాయి పాలపండ్ల పందేలు

రాచర్ల: మండలంలోని ఆకవీడు గ్రామంలో రంగయ్యస్వామివారి జెండా మహోత్సవం సందర్భంగా ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర స్థాయి పాలపండ్ల సైజు ఎడ్ల బండ లాగుడు పందేలు నిర్వహిస్తున్నట్లు పిక్కిలి రంగయ్యనాయుడు శనివారం తెలిపారు. ఆసక్తి కలిగిన ఎడ్ల యజమానులు ఆదివారం ఉదయం 8 గంటలలోగా రూ.300 రుసుం చెల్లించి తమ ఎడ్ల జతల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఎడ్ల పందేల్లో విజేతలకు మొదటి నుంచి ఐదు బహుమతులు వరుసగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

26న ఎడ్ల బండలాగుడు పందేలు

ఆకవీడులో ఈ నెల 26వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పందాలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి కలిగిన ఎడ్ల యజమానులు సోమవారం ఉయదం 8 గంటలలోగా రూ.500 రుసుము చెల్లించి తమ ఎడ్ల జతల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఎడ్ల పందేల్లో విజేతలకు మొదటి నుంచి ఐదు బహుమతులు వరుసగా రూ.1,00,116, రూ.75,116, రూ.50,116, రూ.25,116 వేలు, రూ.10,116 అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 95151 79210, 96768 28926 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.

29న మొదటి విడత పొగాకు వేలం ప్రారంభం

కందుకూరు: ఈ సీజన్ పొగాకు వేలం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈ మేరకు బుధవారం బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు రైతులు, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 2023-24 పంట సీజన్‌కు సంబంధించి పొగాకు బోర్డు ప్రకాశం రీజియన్ పరిధిలో మొదటి విడతగా ఈనెల 29వ తేదీనే ఒంగోలు వేలం కేంద్రంలో పొగాకు వేలం ప్రారంభం కానుంది. నెల్లూరు జిల్లాకు వచ్చేసరికి కందుకూరులోని రెండు వేలం కేంద్రాల్లో మార్చి 6వ తేదీ వేలం ప్రారంభించనున్నారు.

పేదలకు పట్టాయోగం

పేదల సొంతింటి కల నెరవేరబోతోంది. సొంతిళ్లు లేకుండా అవస్థలు పడుతున్న నిరుపేదల కల నెరవేర్చే దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. 22 వేల మందికి పట్టాలు ఇచ్చి తీరుతామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట కార్యరూపం దాల్చే క్షణాలు వచ్చేశాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేసే మహోత్తర ఘట్టానికి ఒంగోలు నగరం సిద్ధమైంది. అగ్రహారం వద్ద ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

- మహోత్తర ఘట్టానికి సర్వం సిద్ధం
- శుక్రవారం సీఎం జగన్ చేతులమీదుగా పట్టాల పంపిణీ
- సిద్ధమవుతున్న సభా ప్రాంగణం, హెలిపాడ్, పైలాన్ నిర్మాణ పనులు
- ఏర్పాట్లను పరిశీలించిన బాలినేని, కలెక్టర్, ఎస్పీ
- భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి



అగ్రహారం వద్ద పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే చోట సభాస్థలి

ఒంగోలు: నగరంలో నివాసముంటూ సొంత ఇల్లు కూడా లేకుండా తీవ్ర ఇక్కట్లు పడుతున్న పేద ప్రజానీకం సొంతింటి కల తీరనుంది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. జిల్లాలో ఒక్క ఒంగోలు మినహా అన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో కొత్త ఊళ్లు వచ్చాయి. నగరంలో ఇళ్ల పట్టాల కోసం 22 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ యరజర్ల వద్ద ఇళ్ల పట్టాలు ఇచ్చి శాటిలైట్ సిటీ నిర్మించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తలంచారు. అందుకు తగ్గట్టుగా భూమిని చదును చేసి సర్వం సిద్ధం చేశారు. ఇక పట్టాలు పంపిణీ చేయాల్సి ఉండగా టీడీపీ నేతల కుయుక్తుల కారణంగా అది ఆగిపోయింది. న్యాయపరమై ఇబ్బందులు సృష్టించడంతో పేదలు ఇళ్లకు దూరమయ్యారు. ఎలాగైనా పేదలకు పట్టాలు ఇవ్వాల్సిందేనని పట్టుదలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సీఎంను ఒప్పించి అగ్రహారం-మల్లేశ్వరపురంలోను, అదే విధంగా యరజర్ల-వెంగముక్కలపాలెం ప్రాంతాల్లో 536 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు 22 వేల మందికి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేశారు. అర్హులైన వారి వివరాలను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది.

ఏర్పాట్ల పరిశీలన:

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఈ 23వ తేదీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలు నగరానికి వస్తున్నారు. ఇందుకు సంబంధించి అగ్రహారం వద్ద భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే హద్దురాళ్ల ఏర్పాటు పూర్తయింది. మరో వైపు సభాస్థలిని పరిశీలించి తగు సూచనలు చేశారు. సభా ప్రాంగణానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా సభాస్థలికి సమీపంలోనే హెలిపాడ్‌ను కూడా సిద్ధం చేస్తున్నారు. పోలీసు భద్రతా బలగాలు మెటల్ డిటెక్టర్, పోలీసు జాగిలాలతో హెలిపాడ్, పైలాన్ నిర్మాణం, సభాస్థలితోపాటు సీఎం హెలిపాడ్ నుంచి సభాస్థలికి వచ్చే మార్గంలోను తనిఖీలు ప్రారంభించాయి. సీఎం కాన్వాయ్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా సీఎంకు లే అవుట్ గురించి వివరించేందుకు ప్రార్థనా స్థలాలు, పార్కులు, హెల్త్ సెంటర్‌తోపాటు మెయిన్‌రోడ్డు కనెక్టివిటీకి సంబంధించిన మార్గాల గురించి కూడా మ్యాప్‌లను సిద్ధం చేశారు. ఇళ్ల పట్టాల చారిత్రాత్మక ఘట్టానికి సంబంధించిన పైలాన్‌ను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబంధించి ఒక ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసి దానిపై శిలాఫలకాన్ని నిర్మిస్తున్నారు. పైలాన్ నిర్మాణం పనులను బాలినేనితోపాటు కలెక్టర్ తదితరులు పరిశీలించారు. అమృత్ పథకం కింద మంజూరైన రూ.331 కోట్ల మంచినీటి పైప్‌లైన్ ప్రాజెక్టుకు సంబంధించిన శిలాఫలకాన్ని సైతం సీఎం ప్రారంభించనున్నారు. అలాగే ప్రాంగణంలో ప్రత్యేకంగా స్టాల్స్ వద్ద నిర్మిస్తున్నారు.

భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:

సీఎంతోపాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. వేలాది మంది లబ్ధిదారులే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతానికి అతిథులు చేరుకునే మార్గంలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. సభాస్థలికి కొప్పోలు వైపు నుంచి, నర్సాపురం అగ్రహారం వైపు నుంచి ఉన్న రెండు మార్గాల్లో పోలీసు నిఘా ఇప్పటికే కొనసాగుతోంది.



సభా స్థలం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, మేయర్ గంగాడ సుజాత తదితరులు



పైలాన్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలినేని, కలెక్టర్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి తదితరులు

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- పట్టాల పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

ఒంగోలు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 23వ తేదీ ఒంగోలు నియోజకవర్గ పరిధిలో ఎన్ అగ్రహారంలో జరిగే పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారని, సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్పందన భవనంలో ఈ నెల 23వ తేదీ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్ఓ శ్రీలతలతో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పట్టాల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో అన్నీ శాఖల అధికారులు కేటాయించిన పనులను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. పట్టాల పంపిణీకి సంబంధించి పారదర్శకంగా పక్కాగా నిర్వహించాలన్నారు. పటిష్టమైన భద్రతా చర్యలను తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు తాగునీరు, భోజనాలు పక్కా ప్రణాళిక ప్రకారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రోటోకాల్ మేరకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి 1700 మంది పోలీసు సిబ్బందిని కేటాయించామన్నారు. హెలీప్యాడ్, పార్కింగ్ సభా స్థలంలో బారికేడ్లు ఏర్పాటు పక్కాగా చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు, జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, డీటీసీ సుశీల, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ దేవానందం, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తల్లి ఆశీర్వాదం తీసుకున్న వైవీ సుబ్బారెడ్డి

ఒంగోలు: రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వైవీ సుబ్బారెడ్డి బుధవారం రాత్రి స్థానిక తన నివాసానికి చేరుకుని తల్లి పిచ్చమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ముందుగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒంగోలులోని ఆయన ఇంటికి చేరుకుని తల్లి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఆయనను అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అవసరమైన చోట మార్పులు, చేర్పులు చేస్తున్నారన్నారు. ఎంపీ అభ్యర్థికి ఆయన పరిధిలో ఎక్కడైనా సమస్య ఉందని భావిస్తే మళ్లీ దానిని అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువెళ్లి చర్చిస్తామన్నారు. వేమిరెడ్డి విషయంలో కూడా ఆయనతో మాట్లాడామని, అధ్యక్షుల వారితో మాట్లాడదామని సూచించామని అయితే ఆయన పార్టీకి రాజీనామా చేశారన్నారు. తాము ప్రజలకు మేలు చేశాం కాబట్టే ప్రజలు మా పక్షాన ఉన్నారని విశ్వసిస్తున్నామని, 175 సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నుంచి వెళ్లిన వారు కూడా తిరిగి పార్టీలోకి చేరుతున్న విషయాన్ని నేడు అందరూ చూస్తున్నారని, మా పార్టీలో వారికి ఉన్న ఆదరణ, అవతలి పార్టీతో పోల్చి చూసుకున్నప్పుడు వారికి స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే వారు పునరాలోచన చేసుకుని మా పార్టీలో చేరుతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఒక వైపు బీజేపీతో పొత్తు అంటూనే మరో వైపు చంద్రబాబుతో పొత్తు కొనసాగిస్తున్నారని, మరి ఎవరు ఎవరితో పొత్తులో ఉన్నారనే విషయంలో బీజేపీనే పరిశీలించుకోవాలన్నారు. అలా కాకుండా మూడు పార్టీలు కలిసి వచ్చినా తమ పార్టీకి ఎటువంటి ఇబ్బందిలేదని స్పష్టం చేశారు. అనంతరం ఆయన తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకునేందుకు బయల్దేరి వెళ్లారు.

వలంటీర్లే జగనన్న సైన్యం



వలంటీర్‌కు సేవా వజ్ర పురస్కారం అందజేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- వలంటీర్ కు వందన కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున
- వలంటీర్లకు పురస్కారాలు అందజేత

నాగులుప్పలపాడు: ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించే వలంటీర్లే జగనన్న సైన్యం అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ వలంటీర్ల సేవలకు దేశం అంతా సంతృప్తి చెంది ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన క్రమ పద్ధతిలో జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వ పాలనకు తోడ్పాటునందించే వలంటీర్ వ్యవస్థపై నిత్యం బురదజల్లుతున్నాయన్నారు. ఎల్లో విషపు రాతలను మనందరం ఐక్యంగా ఎదుర్కొని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. మంత్రి నాగార్జునకు ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, ఎంపీడీవో మహాలక్ష్మి స్వాగతం పలికారు. అనంతరం సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు పొందిన వలంటీర్లను మెడల్‌తో పాటు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ వై రత్నభారతి, వై అశోక్ బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ కుమ్మారి సుధాకర్, తహసీల్దార్ శ్రీనివాసరావు, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దద్దాలను అధిక మెజార్టీతో గెలిపించండి

- అందరినీ కలుపుకునిపోతేనే శాశ్వత నాయకుడిగా నిలుస్తారు
- నెలాఖరులోగా వెలిగొండ జలాలు
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- నేనూ మీలో ఒకడిగా అడుగులో అడుగులు వేస్తా..
- పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా చింతలచెరువు
- మనమంతా కలిసి వైఎస్సార్ సీపీ జెండా కనిగిరి కొండపై ఎగురవేద్దాం
- వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, జంకె వెంకటరెడ్డి





మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన బాలినేని, చింతలచెరువు, దద్దాల, వైఎం ప్రసాదరెడ్డి

కనిగిరి రూరల్: కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో దద్దాల నారాయణ యాదవ్ పరిచయ వేదిక కార్యక్రమ సభ మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ "నెల రోజుల క్రితం కనిగిరి పెద్దలంతా నా దగ్గరికి వచ్చారు. చింతలచెరువు సత్యన్నారాయణ రెడ్డికి కనిగిరి టికెట్ ఇవ్వాలని అడిగారు. దీంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరకు వెళ్లి అడిగినప్పుడు.. కనిగిరిలో ప్రస్తుతం బీసీ ఉన్నారని.. కనిగిరి సీటు బీసీకే ఇవ్వాలని, 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. అప్పుడు రెడ్డికి ఒక సీటు, బీసీకి ఒక సీటు ఇస్తామని..సీఎం చెప్పారని'' బాలినేని వెల్లడించారు. దద్దాల నారాయణకు కూడా సత్యన్నారాయణ రెడ్డి సీటు ఇవ్వాలని వచ్చారని, సీఎం బీసీకే ఇవ్వాలని చెప్పడంతో దద్దాల నారాయణను అదృష్టం వరించిందన్నారు. దద్దాల నారాయణ విజయవాడ సీఎం ఆఫీసుకు వచ్చేదాక అతను ఇన్‌చార్జ్ అని అతనికే తెలియదన్నారు. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలని వైఎస్ఆర్ తమకు చెప్పారన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత పార్టీ శ్రేణులను ఎవరైనా విస్మరిస్తే.. ఒక్కసారికే ఎమ్మెల్యే అవుతారని రెండోసారి కారన్నారు. దద్దాల నారాయణ కులమతాలను పెట్టుకోకుండా అందర్నీ సమానంగా చూసుకోవాలని, కష్టపడిన వారందరికీ న్యాయం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి ఎలా కృషి చేస్తారో.. ఎంపీ అభ్యర్థి గెలుపునకు కూడా అలాగే కృషి చేయాలన్నారు. ఎల్లుండి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలు వస్తున్నారని, సీఎం చేతుల మీదుగా పట్టాలు ఇస్తున్నట్లు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును నెలాఖరులో సీఎం ప్రారంభిస్తామన్నారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కనిగిరిలో జరిగిన ర్యాలీ ప్రజా ర్యాలీగా అభివర్ణించారు. పార్టీ పట్ల ఉన్న ప్రజాభిమానానికి తార్కాణంగా ర్యాలీ నిలిచిందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని రెపరెపలాడించేందుకు మనమంతా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో వాసన్న ఆధ్వర్యంలో బలంగా నిరూపిద్దామని పిలుపునిచ్చారు. తాను కూడా ఒక కార్యకర్త స్థాయి నుంచి వచ్చిన వాడినేనని.. జగనన్న కుటుంబంలో సభ్యుడిగా పెరిగిన వాడినేనని వివరించారు. నేను కూడా మీలో ఒకడిగా మీతో కలిసి ప్రతి కార్యక్రమంలో, మంచి చెడుల్లో, కష్ట సుఖాల్లో.. మీకుటుంబ సభ్యుడిగా మనసా వాచా కర్మణ మీతో కలిసి నడుస్తానని చెప్పారు. ప్రతి కార్యకర్తను, ప్రతి సర్పంచ్‌ను, ఎంపీటీసీని కలుద్దాం.. మనదంతా ఒక కుటుంబం కలిసికట్టుగా ఒక తాటిపైకి వచ్చి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కనిగిరిలో పార్టీకి మంచి మెజార్టీని తీసుకొద్దామని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏపీ ఐబీసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ లబ్ధిని ప్రతి ఇంట్లో వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఐక్యతగా పనిచేసి కనిగిరిలో దద్దాల నారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తనైన తనకు ఉన్నత స్థానం కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డికి తాను జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. టీడీపీ రెండు జిల్లాల్లో ఒక్క చోట కూడా యాదవులకు సీటు ఇవ్వలేదని.. అతి సామాన్యుడైన నాకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీటు కేటాయించి బీసీల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పరిపాలన చేసినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ఒక సైన్యంలా తయారై ప్రతిపక్ష పార్టీల ముూకపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కనిగిరిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తొలుత పట్టణంలో వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద బాలినేని శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను దద్దాల నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, దద్దాల మంజుభార్గవి, పులిశాంతి, తమ్మినేని సుజాత తదితరులు హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి బాలినేని, భాస్కర్‌రెడ్డి, దద్దాల నారాయణ, చింతలచెరువు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. తొలుత నందనమారెళ్ల వద్ద గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీను, ఓకేరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జషన్య, గాయం సావిత్రి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, కల్లూరి రామిరెడ్డి, పిచ్చిరెడ్డి, నరాల రమణారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతలచెరువుకు సముచిత స్థానం

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి కష్టపడి పనిచేశారని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయనకు పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం తప్పక ఉంటుందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం తాను చెప్తున్నానని.. ఈ రోజు నుంచి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి కనిగిరి ఎన్నికల పరిశీలకుడిగా ఉంటారని నియోజకవర్గ రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. అందర్నీ కలుపుకుని సమన్వయం చేస్తారని వెల్లడించారు.



భారీ ర్యాలీగా తరలివస్తున్న బాలినేని, చెవిరెడ్డి, జంకె, చింతలచెరువు, దద్దాల

ప్రజా పాలనకు నిర్వచనం సీఎం జగన్



ఉప్పలదిన్నె సభలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



ఉప్పలదిన్నెలో గుర్రంపై నుంచి అభివాదం చేస్తున్న మంత్రి సురేష్

పొన్నలూరు: గ్రామ స్థాయిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ భవనాలు నిర్మించి గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ముందుకు సాగుతూ ప్రజాపాలనకు నిర్వచనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పలదిన్నె గ్రామంలో బుధవారం పర్యటించి రూ.42 లక్షలతో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సురేష్‌కు స్వాగతం పలికారు. మంత్రి సురేష్‌ను గుర్రంపై ఎక్కించి గ్రామంలోకి తీసుకెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట దేవాలయాలుగా మారాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న పేదరిక నిర్మూలన కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరికం లేని గ్రామాల కోసం నిత్యం పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ మన్నెం పద్మ, వైస్ సర్పంచ్ కట్టా కరుణాకర్, మన్నెం రవణయ్య, కొలు వాసు, మన్నెం చినవెంకటేశ్వర్లు, మన్నెం పెద వెంకటేశ్వర్లు, బడుగు మాల్యాద్రి, తుమ్మా మల్లికార్జున, బిరుదల బుజ్జిబాబు, బాసిన శివ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కర్నూల్ ఘాట్ రోడ్డులో లారీ బోల్తా

● 3 గంటలపాటు నిలిచిన రాకపోకలు



రోడ్డుకు అడ్డుగా పడిన లారీ

పెద్దదోర్నాల: కర్నూలు ఘాట్ రోడ్డులో ఓ లోడు లారీ మరో లారీని ఢీకొట్టి రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో దాదాపు 3 గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఈ సంఘటన పెద్దదోర్నాల–ఆత్మకూరు మధ్య రోళ్లపెంట వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న లారీలు ఒకదానికొకటి ఢీకొనగా.. ఓ లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు, క్లీనర్లకు గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ఆత్మకూరు పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.

బావిలో పడి వ్యక్తి ఆత్మహత్య



మూర్తయ్య(ఫైల్)

కురిచేడు: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కురిచేడు మండలంలోని పడమర వీరాయపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన సూరాబత్తిన చిన్న మూర్తయ్య(40) 20 ఏళ్ల క్రితం పడమర వీరాయపాలెం గ్రామానికి చెందిన మహిళను వివాహం చేసుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాడు. గుంటూరు మిర్చి యార్డులో కూలీ పనులకు వెళ్లి వస్తుంటాడని గ్రామస్తులు తెలిపా. మూర్తయ్య బావిలో దూకిన వెంటనే చుట్టుపక్కల వారు గమనించి కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. మృతునికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చీరాల: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని సాయికృష్ణ లాడ్జి పై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. సమాచారం అందుకున్న ఒన్‌టౌన్ సీఐ పి.శేషగిరిరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన కరుణ కుమార్ (38) వ్యవసాయ శాఖలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. అదే శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారి ఇంట్లో శుభకార్యం వేటపాలెంలో జరగ్గా హాజరయ్యేందుకు అతనితోపాటు మరో ఇద్దరు ఉద్యోగులు వచ్చారు. మంగళవారం రాత్రి రైల్వేస్టేషన్ సమీపంలోని సాయికృష్ణ లాడ్జిలో రూం తీసుకున్నారు. బుధవారం ఉదయం లాడ్జి సెల్లార్‌లో రక్తపుమడుగులో విగతజీవిగా పడి ఉన్నాడు. ఈ సంఘటనపై లాడ్జిలోని మిగిలిన ఇద్దరి నుంచి వివరాలు నమోదు చేశారు.

సంక్షేమమే ఆయుధం.. సైనికుల్లా పనిచేద్దాం

● దర్శి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడాలి

● వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపు

● పేదల కోసం చంద్రబాబు చేసిందేమీ లేదని ధ్వజం



మాట్లాడుతున్న శివప్రసాదరెడ్డి, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

కురిచేడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గడిచిన నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులే ఆయుధంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో దర్శి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ప్రజలకు వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. మన ఊరు మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఆయన కురిచేడు మండలంలోని కల్లూరు గ్రామంలో బుధవారం రాత్రి జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. బూచేపల్లి కుటుంబంపై గత 20 ఏళ్లుగా కల్లూరు గ్రామస్తులు చూపుతున్న ఆదరాభిమానాలు వెలకట్టలేనివన్నారు. సీఎం వైఎస్ జగన్ గత ఎన్నికల సమయంలో పాదయాత్రలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని పేర్కొన్నారు. జగనన్న ఇవ్వని హామీలను సైతం అమలు చేసి తండ్రి వైఎస్సార్ బాటలో నడిచారని కొనియాడారు. కరోనా సమయంలో ప్రజలకు అన్ని విధాలా అండగా నిలిచి, సంక్షేమ పథకాలను కొనసాగించిన వైనాన్ని గుర్తు చేశారు. బీసీలు, మైనారిటీలు, ఎస్సీలు, ఎస్టీలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డిదేనన్నారు. గుట్టమీదపల్లెలో ఆర్వో ప్లాంట్, గుట్టమీదపల్లె నుంచి నాయుడుపాలెం వరకు లింకు రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జగనన్న పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయల మేర లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పదవి కాదు సేవే ముఖ్యమని భావించి గత 20 ఏళ్లు ప్రజా సేవలో నిమగ్నమయ్యానని, మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, కేవలం టీడీపీ నేతల జేబులే నిండాయని ధ్వజమెత్తారు. సంక్షేమ పాలన కొనసాగించేందుకు సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు.

చంద్రబాబు ఓ దగాకోరు

జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ.. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకొనే చంద్రబాబు 2014 ఎన్నికల్లో 600 హామీలిచ్చి ప్రజలను దగా చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరుతో రైతులు, డ్వాక్రా మహిళలను మోసం చేసిన తీరును గుర్తు చేశారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మితే మరోమారు మోసపోవడం ఖాయమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పేదలకు డబ్బులిస్తే సోమరులవుతారని మాట్లాడిన చంద్రబాబు నిజ స్వరూపాన్ని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన కార్యకర్త మాచర్ల కోటేశును పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. వృద్ధులు, మహిళలతో ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనరు షేక్ సైదా, ఏఎంసీ వైస్‌చైర్మన్ కండె గంగయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, సర్పంచ్ నక్కా రామకృష్ణ, కురిచేడు ఎంపీటీసీ వెంకటనర్సయ్య, పార్టీ నాయకులు పోలెబోయిన పెద్ద పెద్దయ్య, బాల ఈశ్వరరావు, వెంకట సుబ్బారావు, కోటి, ఎర్రయ్య,మాచర్ల కోటి, అడవి పెద్దయ్య, పోలెబోయిన వెంకటేశ్వర్లు, షేక్.మీరావలి, మౌలాలి, పల్లె ఏలియా, మల్లారపు దేవయ్య, ఆటో కోటి, యోహాను, గొట్టిపాటి గాలెయ్య, మోరబోయిన శ్రీను, మోరబోయిన చిన్న అంకయ్య, నారు శ్రీనివాసరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, నాసరయ్య, మస్తాన్‌వలి, బొల్లి కొండయ్య, రాములు, కె.రమణారెడ్డి, కె.నాగేశ్వరరావు, రమేష్, ఫణి,జానీ,మౌలాలి, కోటిరెడ్డి, పాపయ్య, పాతకోట వెంకటరెడ్డి, ఇందూరి వెంకట నర్సిరెడ్డి, జక్రయ్య, వెంకటనారాయణ, నరసింహ, తాటి చెంచయ్య, కృష్ణ, నుసుం ప్రతాపరెడ్డి, గోగుల ముడి లింగారెడ్డి, సురేష్, గుర్నాథం, ఇందూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న వెంకాయమ్మ

హత్య కేసులో నిందితుడు అరెస్టు

● 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటేశ్వరనాయక్

మార్కాపురం: మార్కాపురం మండలం నికరంపల్లి గ్రామంలో ఈ నెల 19వ తేదీ అర్ధరాత్రి మీనిగ వెంకటేశ్వర్లును హత్య చేసిన నిందితుడిని బుధవారం మార్కాపురంలో అరెస్టు చేసినట్లు సీఐ ఆవుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో హత్య కేసు వివరాలను విలేకరులకు వెల్లడించారు. నికరంపల్లి గ్రామానికి చెందిన మారం రెడ్డి కాశీరామిరెడ్డి అదే గ్రామానికి చెందిన మీనిగ వెంకటేశ్వర్లు భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లును అడ్డు తొలగించాలని పథకం రచించాడు. ఈనెల 19న అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో తన ఇంటి వరండాలో నిద్రిస్తున్న వెంకటేశ్వర్లును కాశీరామిరెడ్డి గొడ్డలితో నరికి చంపి పారిపోయాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేశారు. బుధవారం మార్కాపురం శివార్లలో అనుమానాస్పదంగా తిరుగుతున్న కాశీరామిరెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా తానే హత్య చేసినట్లు అంగీకరించడంతో అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుడు కాశీరామిరెడ్డిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. సమావేశంలో రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

కొదమ సింహాల్లా ముందుకు సాగండి

● పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయండి

● వైపాలెం బూత్ కన్వీనర్లకు తాటిపర్తి చంద్రశేఖర్ దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ కుటుంబంలో భాగస్వాములైన బూత్ కన్వీనర్ల సేవలను తాను ఎప్పటికీ మరచిపోనని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున బూత్ కన్వీనర్లు కొదమ సింహాల్లా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. బుధవారం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయి బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గృహ సారథులు అప్రమత్తమై ప్రతి ఓటును పార్టీకి కౌంట్ అయ్యే విధంగా చూడాలన్నారు. తమ పరిధిలోని ఓటర్లను కలిసి సంక్షేమ లబ్ధిని వివరించి, ప్రలోభాలకు గురికాకుండా చూడాలన్నారు. పోలింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలన్నారు. 2009లో నియోజకవర్గ ఆవిర్భావం తర్వాత నిర్వహించిన ఎన్నికల్లో వైఎస్సార్ బలపరిచిన అభ్యర్థి దాదాపు 10 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారని, 2014లో వైఎస్ జగన్ బలపరచిన అభ్యర్థి 18 వేల ఓట్ల మెజార్టీతో, 2019లో జగనన్న బలపరిచిన అభ్యర్థి 32 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కష్టపడితే రెట్టింపు మెజార్టీతో విజయం సాధించవచ్చన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్.మజీద్, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, వెంకటయ్య, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, వాగ్యా నాయక్, యేర్వ చలమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, పార్టీ మండల కన్వీనర్లు కె.ఓబులరెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, పి.కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, బూత్ కన్వీనర్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో చోరీ నియంత్రణ

● యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచన



ఎస్పీ పరమేశ్వరరెడ్డి

ఒంగోలు టౌన్: జిల్లాలో చోరీ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలను ఉచితంగా అందించనున్నట్లు ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లల్లో దొంగతనాలు జరగకుండా పోలీసు శాఖ పరంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేవారు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ వినియోగించుకుంటే భద్రత అందిస్తామని స్పష్టం చేశారు. ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే అవసరమైన సమయంలో ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ యాప్‌పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ ఎలా ఉపయోగించుకోవాలంటే..

మొబైల్ ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ నుంచి లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. ఇందులో పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలి. ఎప్పుడైనా ఊళ్లకు వెళ్లే సమయంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో పోలీసు వాచ్ రిక్వెస్ట్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ రోజున ఇంటి నుంచి ఊరికి వెళ్లనున్నారు, ఎపుడు తిరిగి ఇంటికి చేరుకుంటారనే వివరాలు పూరించి సందేశం పంపాలి. ఈ సందేశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలోని కమాండ్ కంట్రోల్ రూంకు వెళ్తుంది. అక్కడి నుంచి సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం చేరుతుంది. ఆ ప్రాంతానికి చెందిన పోలీసులు వచ్చి ఇంటర్నెట్ ప్రోటోకాల్ బేస్డ్(ఐపీ) వైఫై కెమెరాలు ఉచితంగా ఆ ఇంటిలో అమర్చుతారు. రిక్వెస్ట్ వాచ్‌లో పేర్కొన్న నిర్దేశిత సమయంలో ఆ ఇంట్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా వెంటనే పోలీసులు అప్రమత్తం అవుతారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటారు. ఈ ఆధునిక సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రజల చెంతనే సుపరిపాలన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో ప్రజల వద్దకే పరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని విఠా సుబ్బరత్నం కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం, వలంటీర్లకు వందనం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేపీ మాట్లాడారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సైనికులు, మాజీ సైనికులు అధికంగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో సేవలందించే భాగ్యం జగనన్న తనకు కల్పించారన్నారు. అమరవీరులకు చిహ్నంగా పట్టణంలోని కాశిరెడ్డినాయన కుంటలో స్థూపం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో సీఎం వైఎస్ జగన్ గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎమ్మెల్యే కేపీ పేర్కొన్నారు. వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం వలంటీర్లు ప్రాణాలకు తెగించి పనిచేశారని కొనియాడారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం ఇద్దరు వలంటీర్లకు సేవా వజ్ర, 10 మందికి సేవారత్న, 496 మందికి సేవామిత్ర అవార్డులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ కడప లక్ష్మి, కమిషనర్ వి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ హేమలత, క్రిష్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోన రంజిత్‌కుమార్, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, వైఎస్సార్ సీపీ నాయకులు పులి రామకృష్ణారెడ్డి, ఈశ్వర్‌నాయుడు, ఓబులరావు, కడప వంశీధరరెడ్డి, శ్రీరాములు, బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, చెగుళ్ల రమణారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు షేక్.మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

● ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

● ఎన్నికల వ్యయంపై పక్కాగా దృష్టి సారించాలి

● జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

ఒంగోలు అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల వ్యయ నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం స్పందన భవనంలో ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జేసీ మాట్లాడారు. ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో, అప్పగించిన బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఖర్చు పరంగా పోటీలో ఉన్న అభ్యర్థుల మధ్య సమాన అవకాశం కల్పించేందుకు సాధ్యమైనంత వరకు ఖర్చును పరిమితం చేయడమే ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ముఖ్య ఉద్దేశమన్నారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చును రెండు రకాలుగా జమకడతామన్నారు. దానిలో మొదటిది భారత ఎన్నికల సంఘం పరిమితికి మించి ఖర్చు చేసేది, రెండవది నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ఖర్చు చేసే వ్యయంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేయవచ్చన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. వ్యయ నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమష్టిగా పనిచేస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల వ్యయాన్ని పర్యవేక్షించే యంత్రాంగం అయిన వ్యయ పరిశీలకులు, సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్థిర నిఘా బృందం, వీడియో నిఘా బృందం, వీడియో వీక్షణ బృందం, అకౌంటింగ్ బృందం, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ వంటి విభాగాలు ఎంతో జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. తొలుత జిల్లా ఆడిట్ అధికారి శంకర నారాయణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, కమర్షియల్ టాక్స్ అధికారులు ఎన్నికల వ్యయ నిర్వహణలో భాగంగా చేపట్టాల్సిన విధులు, పంపాల్సిన రోజు వారీ నివేదికలు, ఎన్నికల సంఘం రూపొందించిన సి విజిల్ యాప్, ఎలక్షన్, సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌లపై అవగాహన కల్పించారు. దీనిలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నయ వంచకుడు చంద్రబాబు

● రుణమాఫీ పేరుతో బాబు చేసిన మోసం మహిళలు గుర్తుంచుకోవాలి

● వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

● సంక్షేమం కొనసాగేందుకు వైఎస్సార్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తి



డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

తర్లుపాడు: రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా 2014 ఎన్నికల సమయంలో రుణమాఫీ పేరుతో మహిళలు, రైతులను నారా చంద్రబాబునాయుడు దారుణంగా మోసం చేశారని మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు దుయ్యబట్టారు. రుణాలు రద్దు చేస్తానని, బ్యాంకులో ఉన్న బంగారం తెచ్చిస్తానని చంద్రబాబు ఏవిధంగా మోసం చేశారో గుర్తుంచుకోవాలని మహిళలకు సూచించారు. బుధవారం తర్లుపాడులో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ.. గతంలో నిరుద్యోగ భృతి, రుణమాఫీ తదితర 600 హామీలిచ్చిన చంద్రబాబు వాటిని తుంగలో తొక్కాడని, ఇచ్చిన అరకొర పథకాలు జన్మభూమి కమిటీల ద్వారా పచ్చ చొక్కాలకే అందాయని విమర్శించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వైఎస్సార్ లాగే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నాడన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో డ్వాక్రా రుణాలు మాఫీ చేశారని మహిళల కరతాళ ధ్వనుల మధ్య పేర్కొన్నారు. ఒకేసారి 35 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత భారతదేశ చరిత్రలో సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. కరోనా విపత్తులోనూ సంక్షేమాన్ని కొనసాగించామన్నారు. మంచిచేసే నాయకుడిని మరో పర్యాయం సీఎంగా ఆదరించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయాల మీద తనకు ఆపేక్ష లేదని, ప్రజలందరూ ఆశీర్వదించి ఆదరిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేకూరిన మేలును పది మందికీ తెలియజేయాలని కోరారు. ఆసరా చెక్కు పంపిణీ అనంతరం మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పొదుపుసంఘాల మహిళలు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే అన్నాను గజమాలతో సత్కరించారు. ముందుగా పార్టీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ భూలక్ష్మి రామ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోరమ్మ, ఎంపీడీఓ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీలు కె.పుణ్యవతమ్మ, కె.సుజాత, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్ద మస్తాన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కేపీ ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఈఓఆర్‌డీ బాలకృష్ణ, హౌసింగ్ ఏఈ నిర్మల్‌బాబు, ఎంఈఓలు సుజాత, సుబ్బారావు, ఏపిఎంలు పిచ్చయ్య, ఇందిర, ఎల్‌పి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.